بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 21.10.2022 (Telugu)**

## శుభప్రద, విజయవంతమైన అమెరికా పర్యటన 2022 వివరములు, అతిథుల అభిప్రాయములు, అల్లాహ్ తఆలా అనుగ్రహముల దృశ్యముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.10.2022 తేదీన - మస్జిద్ బైతుర్రహ్మాన్, మెరిల్యాండ్, అమెరికాలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. కొద్ది రోజుల క్రితం నేను అమెరికా జమాఅత్‌లలో పర్యటించాను. ఈ పర్యటన ఎంతో విజయవంతంగా పూర్తి అయినది. ఎమ్.టి.ఏ.తో పాటు జమాఅత్‌లోని ఇతర ఎలక్ట్రానిక్ మీడియా (ప్రసార మాధ్యమాల) ద్వారా వార్తలు వ్యాపించినవి. బయటి చానళ్లు సైతం చాలా వరకు ప్రసారాలు చేసినవి. అన్ని రకాలుగా అల్లాహ్ తఆలా అనుగ్రహముల దృశ్యములు కనిపించాయి. మన వారిపై, ఇతరులపై చాలా అనుకూల ప్రభావములు పడ్డాయి. ప్రజలు భేటి అయిన తర్వాత చాలా సుదీర్ఘమైన ఉద్వేగభరిత ప్రభావముల పట్టిక గలదు. ప్రతి చోట అనగా నమాజులలో పిల్లలు, ప్రజల హాజరీ నిర్వహకుల అంచనాలను మించిపోయెను. ప్రజల హృదయాలలో ఖిలాఫత్ పట్ల అభిమానము, వినయము, విశ్వసనీయత గలదని వారి మనోభావాల బహిర్గతతో స్పష్టంగా కనిపిస్తుండెను. విద్యావంతులు, పేదలు, ధనికులు, పిల్లలు, పెద్దలు, ప్రాపంచిక పరంగా చాలా నిమగ్నమై వుండేవారు మస్జిదు లోపల నమాజులో పాల్గొనుటకు గంటల తరబడి వరుసలో నిలబడేవారు. వీరిలో ఇటువంటి మార్పు అల్లాహ్ తఆలా కృపానుసారము జమాఅత్ పట్ల ప్రేమ, ఖిలాఫత్‌తో సత్సంబంధము అమెరికా జమాఅత్ సభ్యుల హృదయములలో గలదని స్పష్టం చేస్తుంది. 11, 12 సంవత్సరముల పిల్లలు కూడ కోవిడ్ పరీక్షలు మొదలగు వాటి వలన గంటల తరబడి వరుసలో నిలబడే వారు. కాని ఎప్పుడైనా ఒక్కరు కూడ విమర్శలకు దిగలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇటువంటి వినయము, విధేయత దృశ్యములు ఎల్లప్పుడు అమెరికా జమాఅత్ ప్రజలలో స్థిరంగా వుండును గాక! మస్జిదులు కూడ ఇలాగే నిండి వుండును గాక! అమెరికాలో ప్రజలు ధర్మమును మరచిపోతారు. కాని ఆర్థికంగా బలహీనులైన ప్రజలు సైతం తాము, తమ పిల్లలు ధర్మముతో ముడిపడివుండాలని ప్రత్యేకంగా దుఆ చేస్తున్నట్లు అధికంగా కనిపించారు. అల్లాహ్ తఆలా వారి వినయము, విశ్వసనీయతను సదా పెంచును గాక! లజ్నా, అన్సార్, ఖుద్దామ్, పిల్లలు కూడ ఈ రోజులలో చాలా కష్టపడి తమ డ్యూటీలు చేశారు. రోజుల కొద్ది జాగారం చేసి ఏర్పాట్లు చేశారు. ప్రతి

చోట వేల సంఖ్యలో సభ్యులు పాల్గొనేవారు. బైతుర్రహ్మాన్‌లో జల్సా కంటే ఎక్కువే ప్రజలు పాల్గొనేవారు. కాని చాలా చక్కగా మంచి పద్ధతిలో తమ తమ పనులు చేశారు. అమెరికా జమాఅత్ సభ్యులలో ఈ మార్పు తాత్కాలికం కాక శాశ్వతంగా కొనసాగుగాక! అల్లాహ్ తఆలా ఇతరుల మనసులపై కూడ చాలా అసాధారణ ప్రభావము కలిగించెను. అల్లాహ్ తఆలా వారి మనసులను మరింత విశాలము చేయుగాక! వీరు సత్యమును గుర్తింతురు గాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. జాయిన్ (నగరము) లో మస్జిద్ ఫత్హె అజీమ్ ప్రారంభోత్సవ వేడుకలో 161 మంది ముస్లిమేతరులు, జమాఅతేతరులైన అతిథులు పాల్గొన్నారు. వీరిలో కాంగ్రెస్ పురుషులు, కాంగ్రెస్ మహిళలు, మేయర్లు, వైద్యులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఇంజనీర్లతో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. హుజూరె అన్వర్ చాలా మంది అతిథుల అభిప్రాయములను ప్రవేశ పెట్టారు. వీటిలోని ఉదాహరణగా కొన్ని ఇట్లు గలవు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. జాయిన్ నగర మేయర్ బిల్లి మేకేనీ (Billy McKinny) గారు తమ అభిప్రాయములలో ఇట్లన్నారు. అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ అంతర్జాతీయ అధినేతను మస్జిద్ ఫత్హె అజీమ్ ప్రారంభోత్సవము కొరకు ఆహ్వానించుట నా కొరకు చాలా గౌరవనీయమైన విషయము. ఈ ప్రార్థనాలయము గతమును భవిష్యత్తుతో కలిపే వంతెన కావలెనని నేను ఆశిస్తున్నాను. ఈ నగరము కొరకు అహ్మదియ్యా కమ్యూనిటి (సంఘం) గొప్ప సేవలు అందించెను. ఇందుకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మేము ఈ నగర తాళం చెవిని అహ్మదియ్యా జమాఅత్ అధినేతకు అందిస్తున్నాము.

మెంబర్ ఆఫ్ ఇలినియో (Illinios) జనరల్ అసంబ్లీ ఆనరేబల్ జోయిస్ మేసన్ (Joyce Mason) ఇట్లనిరి. ఇక్కడ జాయిన్‌లో ఈ మస్జిద్ చరిత్రాత్మక వేడుకలో పాల్గొనుట నా కొరకు ఒక సత్కారమే. నేటి రోజు ఈ నగరము కొరకు ఒక చరిత్రాత్మక రోజు. అలగ్జాండర్ డోయి తనను విశ్వసించిన వారికి తప్ప ఇతరులందరి కొరకు ఈ నగర ద్వారములను మూసి వేసెను. కాని నేడు ఈ నగర తలుపులు అందరి కొరకు తెరువబడ్డాయి. ఇందుకు నేను అహ్మదియ్యా సంఘమునకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఈ మస్జిద్ ఈ నగరము కొరకే కాదు చుట్టు ప్రక్కల ప్రజల కొరకు కూడ ఆశాకిరణం కావలెనని నేను హృదయపూర్వకంగా కోరుతున్నాను. నేను ఈ మస్జిద్ ప్రారంభోత్సవమునకు శుభాకాంక్షలు తెలుపుతు ఈ సభలో ఒక తీర్మాణమును ప్రవేశపెట్టుతున్నాను. మరొక అతిథురాలు జెన్నిఫర్ గారిట్లనిరి. మీ జమాఅత్ సూత్రముల గురించి మాట్లాడినచో అవి చాలా ఉన్నతమైనవి. మీరు జాయిన్ నగరములో అడుగు పెట్టుతున్నప్పుడు ఒక పురాతన భవనంపై ఒక నినాదం 'ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని' అనే సందేశము దర్శనమిస్తుంది. ఈ నినాదం మీకు తోడుగా వుంటుంది. ఇదే జాయిన్ నగర నిజమైన స్ఫూర్తి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. డీలాస్‌లో కూడ మస్జిద్ ప్రారంభించబడెను. ఇందులో 140 మంది ముస్లిమేతరులు, జమాఅతేతరులైన అతిథులు పాల్గొన్నారు. ఈలన్ నగరము (City of Allen) నగర కౌన్సిల్ సభ్యులు నగర తాళం చెవి అందించారు. వారిట్లనిరి. నేడు మస్జిద్ బైతుల్ ఇక్రామ్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొనుట నా కొరకు ఒక సత్కారము. ఇందుకు నేను అహ్మదియ్యా జమాఅత్‌కు శుభాకాంక్షలు

తెలుపుతున్నాను. మేము అహ్మదియ్య జమాఅత్ సేవలను ప్రశంసిస్తున్నాము. వీరు ఈ నగరములో పీడితులకు సహాయము చేస్తారు. శాంతి పిశాచి, మానవత్వమునకు సేవలు చేసే సంఘం ఈ నగరములో మస్జిద్ నిర్మించుట ఈ నగర అదృష్టము. ఈ మస్జిద్ ఈ నగరముతో పాటు ఈ ప్రాంతము కొరకు కూడ ఒక ఆశాకిరణం కావలెనని నేను ఆశిస్తున్నాను.

దక్షిణ విశ్వవిద్యాలయముల (Southern Universities) ప్రొఫెసర్ అయిన డాక్టర్ రాబర్ట్ హంట్ (Dr. Robert Hunt) ను ఈ వేడుకలో ఆహ్వానించబడినప్పుడు వారు అహ్మదియ్య జమాఅత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారిట్లనిరి అహ్మదియ్య జమాఅత్ అధినేత రెండు విశిష్టతలను పెంచుటకు అంకితమై వున్నారు. వీటిలో మొదటిది మత స్వేచ్ఛ కాగా రెండవది మత సామరస్యము కొరకు చర్చలు. అహ్మదియ్య జమాఅత్ హింసకు గురైనట్లు చరిత్ర సాక్షిగా వున్నది. దీని వల్లనే అహ్మదియ్య జమాఅత్ ధార్మిక స్వతంత్రతకై చేయబడుతున్న ప్రయత్నములలో మొదటి వరుసలో వున్నది. మనము పరస్పరం గౌరవించు కోనంత వరకు ధార్మిక స్వతంత్రత ఏర్పడదు. మనము వర్గ పోరును అదుపు చేయలేము.

ఒక ముస్లిం అతిథి అయిన సుల్తాన్ చౌధ్రీ గారిట్లనిరి. ఈ వేడుక ఏర్పాట్లు, ఆతిథ్యము నమ్మశక్యంగా లేవు. నాకు ఇవ్వబడిన సత్కారమునకు నేను అర్హుడిని కాదు. ఈ వాతావరణమును చూసి, మీరిస్తున్న మర్యాదలను చూసి నా కన్నీరు ఆగడం లేదు. ఇస్లాం స్వచ్ఛమైన బోధనను ఆచరిస్తున్న ఉత్తమ ప్రజల మధ్య సమయము గడుపు అవకాశము నాకు లభించినది.

ఒక మహిళ విక్టోరియా గారిట్లనిరి. నాకు ఇక్కడ అన్నిటి కంటే ముఖ్యమైన విషయము జమాఅత్ అధినేత ఉపన్యాసము అనిపించినది. భిన్నమైన అభిప్రాయములు కలిగివున్నను మనమందరము పరస్పరం కలిసి మెలిసి వున్నాము. ఈ విషయము ప్రస్తుతం మతసామరస్యములలో కొరవడినట్లు కనిపిస్తుంది. మరొక మహిళా అతిథురాలు ఈ మస్జిద్ ఇంటి ప్రక్క నివాసి అయిన మేరీ మేక్డర్‌మెట్ (Mary Mcdermott) గారు తమకు చాలా స్థలమున్నందున పార్కింగ్ కొరకు కూడ స్థలము కేటాయించిరి. ఆమె ఇట్లనిరి. నా భూమిలో దుమ్ము ధూళి వున్నందున నాకు సంతోషము లేకుండెను. కాని నేడు ఈ కార్యక్రమము కొరకు ఈ స్థలము కేటాయించినందుకు నాకు చాలా ఆనందము కలుగుతుంది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. డీలాస్ నుండి 50, 55 మైళ్ల దూరములో ఒక ప్రాంతము ఫోర్ట్ వర్థ్ లో పావు తక్కువ ఐదు ఏకరాలలో వున్న ఒక భవనము కొనుగోలు చేయబడెను. అక్కడ ఒక వెడల్పైన గోపురం, రెండు పొడుగాటి గోపురాలు నిర్మించే ప్రణాళిక గలదు. తద్వారా దానిని మస్జిద్‌గా తీర్చిదిద్ద గలము. అది మంచి స్థలము. జమాఅత్ సభ్యులు ఇక్కడ నమాజులు చదువుతారు. అక్కడ మగ్రిబ్, ఇషా నమాజులు చదివించే అవకాశము నాకు కూడ లభించినది. ఫోర్ట్‌వర్థ్‌లో వుంటున్న ఒక అతిథులు ఏబెకర్క్ డీలాస్‌లో మస్జిద్ ప్రారంభోవత్సము కొరకు వచ్చిరి. ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఆశయము మేరకు ఒకరు మరొకరితో కలిసి మెలిసి వుండాలనే జమాఅత్ అధినేత సందేశము చాలా మంచిగా ఇచ్చారు. శాంతి, న్యూక్లియర్ యుద్ధము నుండి తప్పించుకునే సందేశము నా కొరకు చాలా ప్రత్యేకమైనది. ఫోర్ట్ వర్థ్ నుండే ఒక చర్చి సభ్యులు డీలాస్‌లో పాల్గొనిరి. ఆమె ఇట్లనిరి. ఈ సందేశము చాలా అద్భుత మైనది. ప్రతి ఒక్కరు ఖలీఫా గారి ఈ స్పష్టమైన సందేశమును తప్పక వినవలెను. ఉన్నత పాఠశాలలోని

ఒక ఉపాధ్యాయురాలు ఇట్లనిరి. ఖలీఫా గారి రెండు విషయములు నన్ను చాలా ఆకట్టుకున్నవి. ఒకటి ఇస్లాంకు వ్యతిరేకంగా సమాజములో చాలా అపోహలు వున్నట్లు వారు వెల్లడించారు. ఇటువంటి విషయములను నేను విద్యార్థులలో చూస్తుంటాను. రెండవ విషయమేమనగా ఖలీఫా గారు న్యూక్లియర్ ఆయుధములను వినియోగించుటకు వ్యతిరేకంగా హెచ్చరించడమును నేను చాలా ప్రశంసించెదను. ప్రస్తుత పరిస్థితులలో ఇటువంటి వివేకవంతమైన సందేశమును విని నాకు చాలా నచ్చినది.

హెజూరె అన్వర్ ఇట్లనిరి. జాయిన్‌లోని మస్జిద్ ఫత్హె అజీమ్‌లో డోయి ముబాహిల (ఛ్యాలంజ్) గురించి ఒక ప్రదర్శన ఏర్పాటు చేయబడెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3లో 32 పత్రికల పేర్లు పొందుపరచబడెను. వాటిలో ఈ ముబాహిల ప్రస్తావన గలదు. అహ్మదియ్యా జమాఅత్ అమెరికా పరిశోధన ప్రకారము 128 పత్రికలలో ఈ ముబాహిల ప్రస్తావన వున్నట్లు తేలినది. ఇలా కేవలం అమెరికాలోని 160 పత్రికలలో ఈ ప్రస్తావన గలదు. ఈ పత్రికలన్ని డిజిటల్ రూపంలో ఈ ప్రదర్శన శాలలో గలవు. ఇదే విధంగా వివిధ పత్రికలు, వార్తా చానళ్లలో కూడ నా పర్యటన గురించి వార్తలు ప్రచురించబడ్డాయి.

హుజూరె అన్వర్ క్రైస్తవ మతం నుండి అహ్మదీయులైన ఒక అమెరికన్ క్రిస్టోఫర్ గారు క్రొత్తగా బైఅత్ చేశారు. బైఅత్ గురించి ప్రస్తావిస్తు వారిట్లనిరి. ఈ బైఅత్ కంటే ముందటి వారు, వివిధ దేశముల నుండి వచ్చిన వలసదారులైన అహ్మదీయులపై కూడ చాలా మంచి ప్రభావము పడినది. తద్వారా బైఅత్ చేయు అవకాశము వీరికి కూడ లభించినది. ఇలా ఎంతో ఉద్వేగభరితమైన పరిస్థితి ఏర్పడినది. ఏదిఏమైనప్పటికి అల్లాహ్ తఆలా ఈ పర్యటనను అన్ని విధాలా తమ శుభములతో అనుగ్రహించెను. అల్లాహ్ తఆలా భవిష్యత్తులో కూడ ఇలాగే అనుగ్రహిస్తుండుగాక! (ఆమీన్)

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*